# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 185 | పేజీలు : 08 | మంగళవారం | 14-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.



### పోలవరం, బనకచర్లపై

# పిటిషన్..

**తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ పిటిషన్
- పోలవరం, కృష్ణా జలాల వినియోగం, బనకచర్ల అంశాలపై దాఖలైన వ్యాజ్యం
- ఏపీ చేపడుతున్న పనులపై స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోరిన తెలంగాణ
- పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలున్నాయన్న ధర్మాసనం
- వాటిని సరిదిద్దకముందే ఏపీకి నోటీసులు జారీ చేయడం కుదరదని స్పష్టీకరణ

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ కేసులో మొత్తం 15 మంది

### మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ

# సహకారం అవసరం



2

- ఎంపీలకు సూచించిన సీఎం రాష్ట్ర ఎంపీలతో సీఎం
- రేవంత్ రెడ్డి భేటీ పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ
- పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించినట్లు సమాచారం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ రాష్ట్ర ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులు, అనుమతులు రావాల్సిన అంశాలను ఎంపీలకు వివరించి వాటి సాధనకు పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా హాజరయ్యారు.

**మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు**

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీలకు రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో రైలు విస్తరణకు కేంద్ర సహకారం అవసరమని, ఆర్ఆర్ఆర్‌కు భూసేకరణ కొలిక్కి వచ్చిందని, కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ఆర్ఆర్ఆర్ పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్‌కు ఐఐఎం వచ్చేలా బీజేపీ ఎంపీలు చొరవ చూపాలని, మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు వచ్చేలా

## రాజ్‌కుమార్ మృతి



- షాబాద్‌లో ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ మృతి
- కొత్తూరు సమీపంలో రాజ్‌కుమార్ మృతదేహం గుర్తించిన పోలీసులు
- మృతదేహాన్ని చూసి డయల్ 100కు సమాచారం ఇచ్చిన స్థానికులు

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

షాబాద్‌లో ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ మృతిచెందాడు. స్థానికులు డయల్ 100కు ఇచ్చిన సమాచారంతో కొత్తూరు మండలం పెంజర్ల వద్ద రాజ్‌కుమార్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. పెంజర్ల నిందితుడు రాజ్‌కుమార్ మేనమామ గ్రామమని పోలీసులు తెలిపారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. తనపై పోక్సో కేసు పెట్టారని బాలిక, బాలిక తల్లి, నానమ్మను నిందితుడు రాజ్ కుమార్ శుక్రవారం రాత్రి దారుణంగా హతమార్చాడు. అనంతరం ఇంటికి వెళ్లి భార్య సరిత, ఇద్దరు కుమారులను హత్యచేశాడు. అనంతరం అక్కడనుంచి పరారయ్యాడు.

### నీరు తరలించే

# అవకాశం లేదు

- కన్నెపల్లి నుంచి ఎల్లంపల్లికి నీరు తరలించే అవకాశం లేదు
- దేవాదుల ప్రాజెక్టులో మంత్రుల పరిశీలన
- దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన మంత్రుల బృందం
- వచ్చే వేసవినాటికి పూర్తి చేస్తామని అమాత్యుల ప్రకటన
- ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపణ
- 12 జిల్లాలకు సాగు నీరు అందించేలా ప్రణాళికకు నిర్దేశం

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

సాంకేతికంగా కన్నెపల్లి బ్యారేజీ నుంచి నేరుగా ఎల్లంపల్లికి నీళ్లు తీసుకెళ్లే అవకాశమే లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. గేట్లు కిందికి దించి నీటిని నిల్వ చేస్తే మేడిగడ్డ బ్యారేజీ కొట్టుకుపోతుందని మంత్రులు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అన్నారం,

### కుల వివక్షను దూరం చేసేందుకు

# కీలక చర్యలు

- జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

# ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

**కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్**

- హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నామన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ డ్రోన్లు పంపుతోందని ఆరోపణ
- ఇరాన్‌పై రాత్రి సైనిక దాడులు చేశామని వెల్లడి

2



### గోవధ నిషేధంపై

# సుప్రీంకోర్టు స్టే



2

- తమిళనాడు రాష్ట్రంలో గోవధ నిషేధంపై మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులు:సుప్రీంకోర్టు స్టే
- ఇంతకు ముందు తమిళనాడులో గోవధ జరగకుండా చూడాలని మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులు
- స్టే విధించిన సుప్రీంకోర్టు తదుపరి విచారణ వాయిదా

హైదరాబాద్ పల్స్,డెస్క్

తమిళనాడు రాష్ట్రంలో గోవధను నిషేధించాలంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. హైకోర్టు మే 27న జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ, తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చింది. మద్రాస్ హైకోర్టులో మే 27న తమిళనాడులో ఆవులు, దూడల వధపై పూర్తి స్థాయి నిషేధాన్ని విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం జులై 1న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు చట్ట పరిధిని దాటి పూర్తి స్థాయి నిషేధానికి ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. "మద్రాస్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు తమిళనాడులో జంతు వధను నియంత్రించే చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. చివరకు అనుమతి ఉన్న కసాయి ఖానాలలో (స్లాటర్‌హౌస్) కూడా గోవధను పూర్తిగా నిరోధించేలా ఈ ఆదేశాలు ఉన్నాయి" అని తమిళనాడు ప్రభుత్వం

# జలధార పనులకు ప్రతి జిల్లాకు 2 కోట్లు

- పోలవరం ప్రాజెక్టు సైట్ నుంచి 36 ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు
- మూడేళ్లలో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేయాలని నిర్ణయం
- ప్రాజెక్టుల కోసం రూ.35,313 కోట్లు కేటాయించనున్న ప్రభుత్వం
- జలధార పనులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు విడుదల చేయాలని ఆదేశం
- 1023 సాగునీటి పథకాల పునరుద్ధరణకు ఏపీఎస్ఐడీసీకి బాధ్యతలు



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సోమవారం ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్‌లోని గ్యాప్ 1, గ్యాప్ 2తో పాటు పవర్ హౌస్ నిర్మాణ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, ప్రాజెక్టు ప్రదేశం నుంచే రాష్ట్రంలోని 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ

# పోలవరం, బనకచర్లపై పిటిషన్..

మొదటి పేజీ రువాయి

ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరఫు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసి

# షాబాద్... హత్యల కేసు

మొదటి పేజీ రువాయి

నిందితుడిని పట్టుకొనేందుకు ఏకంగా 12 పోలీసు బృందాలు ముమ్మరంగా గాలించాయి. చివరకు కొత్తూరు సమీపంలో మృతదేహాన్ని గుర్తించారు.

ఆ రోజు ఏం జరిగింది

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఆరుగురి హత్య ఘటన తీవ్ర భయాందోళన రేపింది. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్‌కుమార్ మానవ మృగంలా మారి భార్య పిల్లలు సహా మరో ముగ్గురిని కిరాతకంగా హతమార్చాడు. శుక్రవారం రాత్రి 11 గంటల తర్వాత రాజ్‌కుమార్ కత్తితో కిరాతకాన్ని మొదలుపెట్టి, అరగంటలో ఆరు ప్రాణాలు తీశాడు.ఆ రాత్రి 11.05 సమయంలో షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలోని బాలిక ఇంట్లోకి వెళ్లిన నిందితుడు రాజ్‌కుమార్ ఆమెపై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. అడ్డుకోబోయిన బాలిక తల్లి, నానమ్మను చంపేశాడు. బాలికను బెదిరించి తనతో పాటు కారులో దైవాలగూడ సమీపంలోని చెరువు వద్దకు తీసుకెళ్లి, గొంతు కోసి చంపాడు. అనంతరం తన ఇంటికి వెళ్లి, భార్య సరిత, ఇద్దరు చిన్నారులను హతమార్చాడు. అనంతరం తండ్రికి ఫోన్ చేసి ఆరుగురిని చంపిన విషయం చెప్పాడు.

టీచర్‌నే ప్రేమించి, పెళ్లి చేసుకొని

నిందితుడు పార్వతి రాజ్‌కుమార్ ఇంటర్ చదివే సమయంలో అదే గ్రామానికి చెందిన సరిత ఇంటికి ట్యూషన్‌కు వెళ్లాడు. ఆమె రాజ్‌కుమార్ కంటే వయసులో ఆరేళ్లు పెద్ద అయినా ప్రేమించి, పెద్దల్ని ఎదిరించి వివాహం చేసుకున్నాడు. పెళ్లయ్యాక రెండేళ్లు డ్రైవర్‌గా పని చేశాడు. ఆ తర్వాత పనిమానేసి మద్యం, జూదం వ్యసనాలకు అలవాటై రూ.2.5 కోట్లకు పైగా అప్పు చేశాడు. అప్పుల ఒత్తిడి భరించలేక గతేడాది అక్టోబరులో ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ సమయంలో పొలం అమ్మి కొన్ని అప్పులు తీర్చామని రాజ్‌కుమార్ తండ్రి అరుణ్‌కుమార్ పోలీసులకు చెప్పాడు.

# నీరు తరలించే అవకాశం లేదు

మొదటి పేజీ రువాయి

సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం నాణ్యతాలోపంతో నాసిరకంగా, లోపభూయిష్టంగా నిర్మించిందని మండిపడ్డారు. దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మంత్రుల బృందం ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొని సాధ్యమైనంత మేర గోదావరి జలాలను వినియోగించి సాగుకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

రిజర్వాయర్లు నింపేలా గోదావరి జలాలు

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని రైతుల పంటల సాగుకు భరోసా కల్పించేందుకు మంత్రులు ప్రాజెక్టుల బాటపట్టారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టును అమాత్యుల బృందం సందర్శించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జలవనరుల శాఖ ఉన్నతాధికారుల బృందాన్ని వెంటబెట్టుకుని తొలుత కన్నాయిగూడెం మండలంలోని సమ్మక్క బ్యారేజీని ఆ తర్వాత దేవాదుల ప్రాజెక్టును సందర్శించారు. దేవాదుల పంప్ హౌస్‌ను పరిశీలించి ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం, గోదావరి వస్తున్న ప్రవాహం, ఎత్తిపోస్తున్న జలాల సామర్థ్యం వివరాలు అధికారులను మంత్రులు అడిగి తెలుసుకున్నారు. దేవాదుల ప్రాజెక్టు పనులపై అధికారులతో సమీక్షించి మొత్తం 22 రిజర్వాయర్లు నింపేలా గోదావరి జలాలు తరలించాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. వీలైనంత త్వరగా దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.

బీఆర్ఎస్ అసత్యాలు : ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొని సాధ్యమైనంత మేర ఆయకట్టుకు నీరందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. కాళేశ్వరం విషయంలో బీఆర్ఎస్ అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆక్షేపించారు. దేవాదుల ద్వారా 12 జిల్లాలకు సాగు నీరు అందిస్తామని భట్టి భరోసా ఇచ్చారు.

ఎల్లంపల్లికి నీళ్లు తీసుకెళ్లే అవకాశమే లేదు

కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ టెస్టింగ్ ప్రాసెస్ దాదాపు పూర్తి కావచ్చిందన్న మంత్రి మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి పునరుద్ధరించేందుకు ఐఐటీ బాంబే సంస్థల ద్వారా రీ డిజైన్ చేస్తున్నామన్నారు. వచ్చే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేసి బ్యారేజీలను వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. సాంకేతికంగా కన్నెపల్లి బ్యారేజీ నుంచి నేరుగా ఎల్లంపల్లికి నీళ్లు తీసుకెళ్లే అవకాశమే లేదని స్పష్టం చేశారు.

రూ.146 కోట్లు విడుదల చేస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల పేరు మార్చి వేల కోట్ల ప్రతిపదనలు పెంచి బీఆర్ఎస్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనుల పూర్తి కోసం తక్షణం రూ.146 కోట్లు విడుదల చేస్తామని మంత్రులు వెల్లడించారు.

# గోవధ నిషేధంపై సుప్రీంకోర్టు స్టే

మొదటి పేజీ రువాయి

తన అప్పీల్‌లో పేర్కొంది. తమిళనాడు యానిమల్ ప్రిజర్వేషన్ యాక్ట్-1958, తమిళనాడు అర్బన్ లోకల్ బాడీస్ యాక్ట్-1998, తమిళనాడు అరబన్ లోకల్ బాడీస్ రూల్స్-2023, సంబంధిత ఆహార భద్రతా నిబంధనలు జంతువధను నియంత్రిస్తాయే తప్ప, వాటిపై పూర్తి స్థాయి నిషేధాన్ని విధించవని తెలిపింది. అందువల్ల హైకోర్టు ఆదేశాల అమలుపై తాత్కాలిక స్టే ఇవ్వాలని తమిళనాడు ప్రభుత్వం కోరింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

మే 27న హిందూ మక్కల్ కట్చి జనరల్ సెక్రటరరీ కె.సూర్య ప్రశాంత్ మద్రాస్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. బహిరంగ ప్రదేశాల్లో ఆవులను వధించకుండా అడ్డుకోవాలని కోరారు. ఈ పిటిషన్?ను విచారణ చేసిన హైకోర్టు అదే రోజున తమిళనాడులో ఆవులు, దూడల వధపై పూర్తి స్థాయి నిషేధాన్ని విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం జులై 1న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు చట్ట పరిధిని దాటి పూర్తి స్థాయి నిషేధానికి ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. "బహిరంగ ప్రదేశాల్లో ఆవుల వధను నిరోధించాలనే ఆదేశాన్ని కోరుతూ దాఖలైన రిట్ పిటిషన్‌ను విచారణ చేసిన హైకోర్టు, బక్రీద్? సందర్భంలో గానీ, మరే ఇతర రోజున గానీ ఆవులు, దూడల వధపై సంపూర్ణ, పూర్తిస్థాయి నిషేధాన్ని విధిస్తూ, తన పరిధిని మీరింది. వాస్తవానికి హైకోర్టు ఇలా చేసి ఉండాల్సింది కాదు" అని ప్రభుత్వం తన అప్పీల్‌లో పేర్కొంది. ఈ వాదనలు విన్న సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది.

**గోవధ నిరోధక చట్టాల అమలు సంగతేంటి?**

మరోవైపు, ఆవుల సంరక్షణ కోసం, రాష్ట్రాలు గోవధ నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరితూ వేసిన పిటిషన్‌ను విచారణ చేయడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. జస్టిస్? విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్?ను పరిశీలించడానికి విముఖత చూపించింది. దీనితో పిటిషనర్ తరఫు న్యాయవాది తాము ఈ పిటిషన్?ను ఉపసంహరించుకుంటామని కోర్టుకు తెలిపారు.జంతు వధకు సంబంధించి 2005లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సంబంధిత అధికారులు అమలు చేయడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. కసాయిఖానాలను చట్టప్రకారం నియంత్రించేందుకు తగిన మార్గదర్శకాలను జారీ చేసేలా ఆదేశించాలని పిటిషనర్ తరఫున కోరారు. దీనితోపాటు, ప్రస్తుతం అమలులో ఉన్న గోవధ నిరోధక చట్టాలను ఉల్లంఘిస్తున్న కసాయి ఖానాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని అభ్యర్థించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, "ఒకవేళ ఏదైనా కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన జరిగితే, మీరు కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేయండి" అని స్పష్టం చేసింది. అంతేకాదు పిటిషనర్ తన అప్పీల్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇస్తూనే, చట్టప్రకారం అందుబాటులో ఉన్న ఇతర మార్గాలను ఆశ్రయించే స్వేచ్ఛను కల్పించింది.

# జలధార పనులకు ప్రతి జిల్లాకు 2 కోట్లు

మొదటి పేజీ రువాయి

వర్చువల్ సమీక్షలో వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్థిక శాఖ అధికారులు పాల్గొన్నారు.రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

ఇందుకోసం రూ.35,313 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతి సహా ఇతర ప్రాజెక్టుల వివరాలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా, ఏపీఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ) ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1023 సాగునీటి పథకాల పునరుద్ధరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. రూ.3,883 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ పనుల ద్వారా సుమారు 8.42 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా నీరందుతుందని అధికారులు అంచనా వేశారు. దీంతో పాటు, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ఆధునీకరణ కింద మన్యం, విజయనగరం జిల్లాల్లో ప్రత్యేక పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు.భూగర్భ జలాలను పెంచేందుకు ఉద్దేశించిన 'జలధార' కార్యక్రమంపై కూడా సీఎం సమీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా 100 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 11,133 చెరువులు, ఫీడర్ ఛానళ్లను అభివృద్ధి చేసినట్లు అధికారులు వివరించారు. ఈ పనులను వీబీజీ రామ్ జి సంస్థ ద్వారా చేపట్టాలని, జలధార పనుల కోసం ప్రతి జిల్లాకు తక్షణమే రూ.2 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించారు. కాగా, ఈ ఏడాది దేశంలోనే అత్యధికంగా రూ.2500 కోట్లను ఉపాధి హామీ పథకం కింద ఖర్చు చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తెచ్చారు.

## కుల వివక్షను దూరం చేసేందుకు
# కీలక చర్యలు

మొదటి పేజీ రువాయి

రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు.రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు

## మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ
# సహకారం అవసరం

మొదటి పేజీ రువాయి

కృషి చేయాలని సూచించారు.

ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవు

తుమ్మిడిహెట్టి, పోర్ట్ కనెక్టివిటీ రోడ్డుకు అనుమతులు సాధించాలని, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. కేంద్రం సహకరిస్తే ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. గోదావరి, కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందని, 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చని వెల్లడించారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు.

అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలి

పలు జాతీయ రహదారులకు అనుమతులు, నిధులు, ఇతర అనుమతుల సాధనలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ శాఖల వారీగా ఎంపీ అందజేసే అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయనే సమాచారాన్ని సిద్ధం చేసి ఎంపీలకు ఇప్పటికే అందజేశారు. వాటిపై ఇప్పటికే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్లి అనేకసార్లు విజ్ఞప్తి చేసినందున అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలని ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.



# ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

మొదటి పేజీ రువాయి

అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హర్మూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు.ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేం హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళ్లు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి" అని ట్రంప్ తెలిపారు.ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. "మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం" అని వివరించారు.ఇకపై హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. "ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. "మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి" అని ట్రంప్ స్పష్టం చేశారు.పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

# కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న బీర్ల దంపతులు

## కొడవటూర్ సిద్ధేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జనగాం జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన గిరి ప్రదక్షిణ మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య ఆలయానికి చేరుకుని శ్రీ సిద్ధేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించి, భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో "హర హర మహాదేవ" నినాదాలు చేస్తూ గిరి ప్రదక్షిణను నిర్వహించగా ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనదని, ఈ ఆలయానికి విశేష ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యం ఉందని



అన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా చేయూత అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు సౌకర్యాల కల్పనకు



ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన శివభక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీఎల్ఏలు అప్రమత్తంగా పనిచేయాలి

### : మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ)లు కీలక పాత్ర పోషించాలని ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాజపేటలో నిర్వహించిన బీఎల్ఏల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన వారందరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని సూచించారు. ఓటరు జాబితాలో పొరపాట్లు, నకిలీ నమోదులు, అనర్హుల పేర్లు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఒక వ్యక్తి పేరు రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓటరుగా నమోదై ఉండడం చట్టవిరుద్ధమని, అలాంటి అంశాలపై ఎన్నికల అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఒకే చోట మాత్రమే ఓటరుగా నమోదు చేసుకోవాలని, చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులను సకాలంలో పూర్తి చేయాలని బీఎల్ఏలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాజపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సటు తిరుమలేష్, సంధిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకుల జశ్వంత్, బోగ హరినాథ్, పల్లె సంతోష్, చింతల సంపత్, గుర్రం



నర్సిములు, బూర్గు నర్సిరెడ్డి, సోమలింగం, కర్ణాకర్ రెడ్డి, రెడ్డబోయిన రాజు, మేక వెంకటేశ్వర రెడ్డి, చెరుకు కనకయ్య, సామల రమేష్, సత్యనారాయణ రెడ్డి, నాగిర్తి గోపి, బిళ్ళకుదురు రాజు, వేముల సంపత్, గంధమల్ల సురేష్, లక్ష్మయ్య, రవి, నీల బిక్షపతి, బాలకృష్ణ, కట్కూరి రమేష్, నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మర్చిపోలేదు

### ఖేడ్‌లో ఘనంగా నిర్వహించిన యస్ ఐ ఆర్ అండ్ బి.ఆర్.యస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు

### మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, నారాయణ ఖేడ్ :** నారాయణఖేడ్‌లో నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ అండ్ బి ఆర్ యస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సులో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, అతిథులుగా... జిల్లా పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, రాష్ట్ర నాయకులు బాలమల్లు, పాల్గొని కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..యస్ ఐ ఆర్ మరియు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి బూత్, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా సభ్యత్వ నమోదు చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం పోరాడటమే బీఆర్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ... ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు ప్రజలతో మరింత బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకోవాలని, డిజిటల్ సభ్యత్వ నమోదు ద్వారా పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మరచిపోలేరని అన్నారు. రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, మౌలిక సదుపాయాల రంగాల్లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతుల సమస్యలు, నిరుద్యోగుల ఆవేదన, పెరుగుతున్న ధరలు, ప్రజలపై పడుతున్న ఆర్థిక భారం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని, భారీ ఎత్తున డిజిటల్ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.



## రి-సర్వే పనులు పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలి: సబ్ కలెక్టర్ ఉమా హారతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, నారాయణఖేడ్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ గ్రామాల రి-సర్వే పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా నారాయణఖేడ్ తాలూకాలోని వివిధ మండలాల్లో చేపట్టనున్న రి-సర్వే పనులపై గౌరవ సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్లు, ఐకేపీ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో రి-సర్వే నిర్వహణ విధానం, భూ సరిహద్దుల ఖచ్చితమైన గుర్తింపు, రికార్డుల పరిశీలన, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే చేపట్టే అంశాలపై సవివరంగా చర్చించారు. రి-సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రతి అధికారి సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు దీపిక, ప్రతిభతో పాటు సంబంధిత అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.




# ఓటు కోల్పోకుండా జాగ్రత్త పడాలి

### జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జహీరాబాద్, జూలై 13:** జహీరాబాద్ మండలంలోని దిడ్గి, సత్వర్, తుమ్ముంట గ్రామాలలో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాలలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయి ఏజెంట్లు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, 2002 ఓటర్ల డేటా మ్యాపింగ్ మరియు సవరణలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన వివరించారు. దిడ్గి గ్రామంలో 4 హెల్ప్ లైన్ డిస్కులు, తుంకుంట గ్రామంలో మూడు హెల్ప్ లైన్ డిస్కులు, సత్వార్ గ్రామంలో 6 హెల్ప్ లైన్ డిస్కులు, ఏర్పాటుచేసిన గ్రామ అధ్యక్షులను, జిపిఓలను, పంచాయతీ సెక్రెటరీలను, సర్పంచులను అభినందించారు. మాజీ వైస్ యం.పి.పి రాములు, కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, దిడిగి సర్పంచ్ సోమప్ప, సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, సీనియర్ నాయకులు నర్సింహులు, సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, తుంకుంట గ్రామ అధ్యక్షుడు సుధాకర్ మరియు బీఎల్వోలు, బీఎల్ఏలతో పాటు పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని జర్నలిస్టుల సంక్షేమ హామీలు

### టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ముందు ధర్నా



**శామీర్పేట్, జూలై 13, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నిర్దిష్టంగా అమలుచేయాలని మీడియా స్వేచ్ఛ కాపాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర వ్యాపిత పిలుపులో బాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని భారీగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఎస్.కె సలీమా, గుమ్మడి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి బనావత్ రవి నాయక్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అర్హులైన వారందరికీ వెంటనే అక్రిడేషన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు, పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయతీలు ఇండ్ల స్థలాల హామీలు అమలు విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేందంటే ఆందోళ తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని ఈ సందర్బంగా హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా,నియోజక వర్గం ఇంచార్జ్ లు నాయకులు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆషాడంలో వారాహి అమ్మవారి నవరాత్రి విశిష్టత

### బ్రహ్మశ్రీ రామేశ్వరపు దుర్గా ఫణి శర్మ మాటల్లో

**ఓల్డ్ బోయినపల్లి, జూలై 13, హైదరాబాద్ పల్స్ న్యూస్:** సప్తమాతృకలలో ఒకరైన వారాహి అమ్మవారు సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువు యొక్క వరాహావతారం నుంచి ఉద్భవించిన స్త్రీ శక్తి. ఈమె దుష్టశిక్షణకు, శిష్టా రక్షణకు, భక్తులను సమస్తా బాధల నుంచి కాపాడటానికి రాత్రి వేళల్లో పూజలందుకునే అత్యంత శక్తివంతమైన దేవతగా వారాహి అమ్మ వారు ప్రసిద్ధి చెందారు. పురాణాలలో వారాహి దేవి ఆవిర్భావం, రూపం, పూజా విధానం మరియు ప్రయోజనాలు వైభవం, రాత్రి వేళల్లో ప్రత్యేక పూజలు, అమ్మవారిని ఆరాధించడం వల్ల కలిగే ప్రయోజనాల గురుంచి ఓల్డ్ బోయినపల్లి లోని సునంద అపార్ట్మెంట్లోని తన నివాసంలో హైదరాబాద్ పల్స్ న్యూస్ ద్వారా శ్రీ గాయత్రీ జ్యోతిష్యాలయం నిర్వహకులు బ్రాహ్మశ్రీ రామేశ్వరపు దుర్గా ఫణి శర్మ మాటల్లో తెలుసుకుందాం.



# అస్మిత ఖేలో ఇండియా వేదికపై మహబూబాబాద్ వెయిట్‌లిఫ్టర్ల సత్తా... పలు విభాగాల్లో పతకాల పంట

**హైదరాబాద్ పల్స్, జూన్ 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
రాష్ట్ర స్థాయి అస్మిత ఖేలో ఇండియా లీగ్-1 వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మహబూబాబాద్ జిల్లా క్రీడాకారులు అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లాకు మరోసారి క్రీడా రంగంలో గౌరవం తీసుకొచ్చారు. కఠినమైన పోటీలను ఎదుర్కొంటూ వివిధ బరువు విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి పలు పతకాలను సొంతం చేసుకుని తమ ప్రతిభను చాటారు. యువ విభాగం 44 కిలోల బరువు విభాగంలో భగిత శ్రీ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, అదే విభాగంలో మేఘన తృతీయ స్థానాన్ని సాధించింది. 48 కిలోల విభాగంలో నిఖిత అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానంలో నిలవగా, స్వాతి తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. 58 కిలోల విభాగంలో పోటీపడిన క్రీడాకారిణి ద్వితీయ స్థానాన్ని సాధించగా, 63 కిలోల విభాగంలో మూల్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని మహబూబాబాద్ జిల్లా క్రీడా ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ విజయాలు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాభివృద్ధికి నిదర్శనమని మహబూబాబాద్ జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు మండోజు సుధాకర్ పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి కొత్త రాంబాబు మాట్లాడుతూ, జిల్లాకు చెందిన క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన కొనసాగిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ రాణించే సామర్థ్యం వారికి ఉందని అన్నారు. ఈ విజయాన్ని మరింత పెద్ద లక్ష్యాలకు తొలి అడుగుగా మలుచుకుని భవిష్యత్తులో మహబూబాబాద్ జిల్లాకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. విజేతలను శారీరక విద్యా





ఉపాధ్యాయురాలు విజయ నిర్మల ప్రత్యేకంగా అభినందిస్తూ, నిరంతర సాధనతో మరిన్ని పతకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విజేతల ఈ విజయంపై క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, కోచ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

## జక్కిడి శివచరణ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి..

# లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

### భారత యాదవ సమితి యాదాద్రి

**హైదరాబాద్ పల్స్, జూలై 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌ను ఉద్దేశించి జక్కిడి శివచరణ్ రెడ్డి చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. మహిళల పట్ల, బీసీ సామాజిక వర్గాల పట్ల అవమానకరంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. సోమవారం డోర్నకల్ పట్టణంలోని యాదవ్ నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దాసరి నాని యాదవ్ మాట్లాడుతూ, ప్రజా జీవితంలో ఉన్న మహిళా నాయకురాలిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజం తలదించుకునే పరిస్థితిని తీసుకొస్తుందని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత దూషణలు, మహిళలను కించపరిచే వ్యాఖ్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ప్రచారంలో ఉన్న ఆడియోపై నిష్పాక్షిక విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, ఆరోపణలు నిజమని తేలితే జక్కిడి శివచరణ్ రెడ్డిపై సంబంధిత పార్టీ వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌కు, యాదవ సమాజానికి ఆయన బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. నిర్దిష్ట సమయంలో క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాలు, బీసీ సంఘాలతో కలిసి దశలవారీగా



ఆందోళనలు చేపడతామని, జిల్లా కేంద్రాల వద్ద నిరసనలు, ధర్నాలు, వినతిపత్రాల సమర్పణతో పాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని భారత యాదవ సమితి నాయకులు హెచ్చరించారు. యాదవ సమాజ గౌరవాన్ని కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భారత యాదవ సమితి నాయకులు పచ్చిపాల మల్లేశం, కొత్త వీరన్న, సంకినాల వెంకన్న, దాసరి నాగేశ్వరరావు, రామ్ చరణ్ యాదవ్, సాయి యాదవ్ పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## ఆపదలో అండగా హెల్పింగ్ హ్యాండ్స్..

# నరేష్ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక చేయూత

### కురవి మండలం బంచరాయితండలో సేవా భావానికి నిదర్శనం

**హైదరాబాద్ పల్స్, జూలై 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో మానవత్వానికి మరోసారి నిలువెత్తు నిదర్శనంగా హెల్పింగ్ హ్యాండ్స్ సేవా బృందం నిలిచింది. అకాల మరణంతో కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లునావత్ నరేష్ కుటుంబానికి సభ్యులు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన లునావత్ నరేష్ (తండ్రి శంకర్) రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని పోషించేవారు. ఆయన ఆకస్మిక మరణంతో భార్య, కుమారుడు, కుమార్తె జీవనోపాధి కోల్పోయి కష్టాల్లో పడిన విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు వెంటనే స్పందించి కుటుంబానికి ఆర్థిక చేయూత అందజేశారు. ఈ సహాయం కుటుంబానికి కొంత ఉపశమనాన్ని కలిగించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కూడా ఇచ్చింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా గ్రామంలో పేద, నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహకారం అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం, అనారోగ్య బాధితులకు తోడ్పాటు, నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు ముందుగా స్పందించడం తమ బాధ్యతగా



భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సభ్యులు వెల్లడించారు. హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవలను గ్రామ పెద్దలు, ప్రజలు అభినందిస్తూ, ఇలాంటి సేవా సంస్థలు సమాజంలో మానవత్వం, పరస్పర సహకార భావాన్ని బలోపేతం చేస్తున్నాయని కొనియాడారు.

# గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం

### చిన్నగూడూరులో అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు

**హైదరాబాద్ పల్స్, జూలై 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చిన్నగూడూరులో పోలీసులు సోమవారం అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఎస్సై కుశకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని చర్చి ప్రాంగణం నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల మీదుగా రైస్ మిల్లు వరకు కొనసాగింది. అనంతరం దాశరధి సెంటర్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కుశకుమార్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసు శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని తెలిపారు. గంజాయి సాగు, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని చెప్పారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల పట్ల ప్రతి వ్యక్తి నిర్వర్తించాల్సిన బాధ్యత అని వివరించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకాల మేరకు చిన్నగూడూరు పోలీసు స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, అవగాహన కార్యక్రమాల నిర్వహణలో ఎస్సై కుశకుమార్ చురుకుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న ఆయన పనితీరును పలువురు అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువత, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆరో వార్డులో సమగ్ర సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**హైదరాబాద్ పల్స్, జూలై 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ మున్సిపాలిటీ ఆరో వార్డులో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి-హరినాథ్ పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో కలిసి సర్వే పురోగతిని సమీక్షించి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను నిబంధనలకు అనుగుణంగా, పూర్తి స్థాయిలో నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమగ్ర సర్వే ద్వారా ప్రజల వాస్తవ పరిస్థితులు ప్రభుత్వానికి చేరుతాయని, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక, సంక్షేమ పథకాల అమలులో ఈ సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు చేరేలా సర్వేను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. సర్వే నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు పారదర్శకంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలు కూడా అవసరమైన సమాచారం, పత్రాలను అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని చైర్‌పర్సన్ కోరారు.

## హెల్మెట్ ప్రాణరక్షక కవచం..

### రహదారి భద్రతపై డోర్నకల్ పోలీసుల అవగాహన ర్యాలీ




**హైదరాబాద్ పల్స్, జూలై 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోర్నకల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో సోమవారం రహదారి భద్రతా కార్యక్రమాల్లో భాగంగా "అరైవ్ అలైవ్" అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రియాజ్ పాషా, ఝాన్సీతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. డోర్నకల్ మండలంలోని ఉయ్యాలవాడ, పకీర తండా, పెరుమాండ్ల సంకీసా, కొత్త దుబ్బ తండా, పాత దుబ్బ తండా, లింబ్యా తండా గ్రామపంచాయతీల పరిధిలో హెల్మెట్‌లు ధరించి ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని చంద్రమౌళి తెలిపారు.

## పిల్లల ఆరోగ్యానికి నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి..!

**- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**
**- కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ఎండీ. జాకిర్ హుస్సేన్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, జహీరాబాద్ :** కోహిర్, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ అన్నారు. స్థానిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగడానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని, ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల విధ్యాధికారి ఎండీ. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, మండలంలోని ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

# వైటీడి బోర్డు సభ్యులు ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యల చేసిన వ్యక్తి పై పిర్యాదు...

**భీమాగాని నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన నాయకులు**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి వైటీడి బోర్డు సభ్యులు ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలపై యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన నాయకులు యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఒక బీసీ మహిలను అని చుడకుండా, తల్లి లాంటి మహిళా పై అనుచిత అసభ్య పదజాలాలతో వ్యాఖ్యలు చేశారని వెనకబడిన కులాల వారు పెద్ద పదవులు నిర్వహిస్తే ఓర్వలేని తనంతో ఇంత దారుణమైన వాక్యాలు చేయడం దారుణమని ఈ సంఘటనపై న్యాయపరమైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన నాయకులు యాదగిరిగుట్ట పట్టణంలో భీమాగాని నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు జక్కిడి శివచరణ్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల చంద్రయ్య యాదవ్, గుణగంటి బాబురావు గౌడ్, శ్రీశైలం, భీమాగాని వెంకటేష్, మాటూరి సురేష్, అరె సుధాకర్, నవీన్, ఐలయ్య తదితరలు ఉన్నారు,

# జర్నలిస్టు సంఘం నేత యాదగిరి ని సన్మానించిన హరీష్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**అభినందించిన పలువురు నేతలు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టియుడబ్ల్యూజే ఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బండారు యాదగిరి బి ఆర్ ఎస్ శాసనసభాపక్ష ఉప నేత హరీష్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం సాయంత్రం శాలువా తో సత్కరించారు. సంగారెడ్డి లోని చింత ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం హరీష్ రావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గ ఎన్నిక గురించి జిల్లా మహాసభ గురించి న సమాచారం కొందరు నాయకులు హరీష్ రావుకు తెలిపారు. దీంతో వెంటనే అక్కడనే ఉన్న జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి అభినందించారు. రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు భుజం తట్టారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కూడా శాలువాకప్పి బండారు యాదగిరిని సన్మానించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, టీఎన్జీవో రాష్ట్ర మాజీ నేత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్రెడ్డి, చింత సాయినాథ్, గోవర్ధన్ నాయక్ , జీవి శ్రీనివాస్, షేక్ సాబేర్ ,శ్రీధర్ రెడ్డి, మల్ల గౌడ్, తదితరులు టి యు డబ్ల్యూ జే ఐ జేయు అధ్యక్షుడు బండారు యాదగిరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న అదనపు ఎస్పీ.**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.**

**అదనపు జిల్లా చైతన్య రెడ్డి, ఐపీఎస్.**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికై ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజు అదనపు జిల్లా ఎస్పీ చైతన్య రెడ్డి, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత ఎస్. హెచ్.ఓ లతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మద్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదులపై జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రత్యేక పర్యాయవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా న్యాయం అందించడమే సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని అన్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం.. ఏకలవ్య పాఠశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్ పల్స్, జూలై 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించే ఉద్దేశంతో సోమవారం కురవి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ పి. శబరిష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కురవి పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్ సతీష్, భరోసా కేంద్రం ఎస్ఐ కుమారి దీపికా రెడ్డి, షీ టీం సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారిస్తూ క్రమశిక్షణతో మెలగాలని, చెడు స్నేహాలు, మత్తు పదార్థాలు, డ్రగ్స్, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని



సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీలు వెల్లడించవద్దని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని తెలిపారు. ఈ సందర్భంగా షీ టీం, సైబర్ క్రైమ్, అత్యవసర సేవలు, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన వివిధ హెల్ప్‌లైన్ నంబర్లను విద్యార్థులకు వివరించి అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బి. లాలు, అధ్యాపక బృందం, సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే షీ టీం ఏఎస్ఐ సుధాకర్, కానిస్టేబుళ్లు రమేష్, పార్వతి, ప్రియాంక, భరోసా సిబ్బంది జోష్ణ, రేణుక తదితరులు హాజరయ్యారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు, చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.

# అంకుర హాస్పిటల్ లో అరుదైన చికిత్స

**నెలల తరబడి పునరావృతమయ్యే ఆయాసంతో బాధపడుతున్న శిశువు శ్వాసనాళం నుండి పోకచెక్కను తొలగించిన కూకట్‌పల్లి అంకుర ఆసుపత్రి వైద్యులు**

**కూకట్పల్లి, జులై 13, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
పునరావృతమయ్యే ఆయాసం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో బాధపడుతున్న ఆరు నెలల శిశువు శ్వాసనాళంలో లోతుగా ఇరుక్కుపోయిన పోకచెక్కను గుర్తించిన అంకుర ఆసుపత్రి వైద్యులు శిశువుకు విజయవంతంగా వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించారు. ఆ శిశువు పలుమార్లు దగ్గు, ఆయాసం మరియు ఆయాసంతో బాధపడింది. గతంలో మూడుసార్లు ఇతర వైద్య కేంద్రాలలో ఆమెను చేర్పించారు. యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు మరియు నెబ్యులైజేషన్ థెరపీ అందించినప్పటికీ ఆమె లక్షణాలు పునరావృతమవుతూనే ఉన్నాయి ఈ అనారోగ్యం నిరంతరంగా కొనసాగడం ఎటువంటి మెరుగుదల కనిపించకపోవడంతో అంకుర ఆసుపత్రి వైద్యులు శ్వాసనాళంలో ఏదో సమస్య ఉందని అనుమానించి, బ్రాంకోస్కోపీని నిర్వహించారు. ఈ ప్రక్రియకు పీడియాట్రిక్ పల్మనాలజీ, పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ అనస్థీషియా బృందాల మధ్య సన్నిహిత సమన్వయం అవసరమైంది. బ్రాంకోస్కోపీ సమయంలో, అంకుర హాస్పిటల్స్‌కు చెందిన పీడియాట్రిక్స్, పల్మనాలజీ, అలర్జీ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీనివాస్ జక్కా, కుడి ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన వాయుమార్గమైన కుడి ప్రధాన బ్రాంకస్‌లో ఇరుక్కుపోయిన ఒక విదేశీ వస్తువును గుర్తించారు. ఆ వస్తువును విజయవంతంగా




తొలగించారు మరియు తరువాత అది ఒక పోకచెక్క ముక్క అని గుర్తించారు. కుటుంబ సభ్యులతో జరిపిన చర్చలలో, శిశువు యొక్క అన్నయ్య లేదా అక్క కొద్దిసేపు పసికందు నోటిలో తమలపాకును పెట్టినట్లు తెలిసింది. కుటుంబానికి తెలియకుండా, ఒక చిన్న పోకచెక్క ముక్కను కూడా లోపల పెట్టగా, అది తరువాత శ్వాసనాళంలోకి వెళ్లిపోయింది. చిన్న పిల్లలలో విదేశీ వస్తువులు శ్వాసనాళంలోకి వెళ్లడం అనేది సర్వసాధారణ మైనప్పటికీ ప్రాణాంతకమైన పరిస్థితి అని డాక్టర్ శ్రీనివాస్ జక్కా అన్నారు. “కొంతమంది పిల్లలలో స్పష్టంగా ఊపిరాడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే, మరికొందరిలో పదేపదే గురక, తగ్గని దగ్గు, లేదా సాధారణ శ్వాసకోశ వ్యాధులను పోలిన ఛాతీ ఇన్ఫెక్షన్లు వంటి లక్షణాలు కనిపించవచ్చు. సరైన చికిత్స అందించినప్పటికీ



శ్వాసకోశ లక్షణాలు కొనసాగితే అనుమానంతో వ్యవహరించడం ఎంత ముఖ్యమో ఈ కేసు స్పష్టం చేస్తుంది ఈ ప్రక్రియ తర్వాత శిశువు శ్వాసలో గణనీయమైన మెరుగుదల కనిపించింది మరియు స్థిరమైన ఆరోగ్య పరిస్థితితో డిశ్చార్జ్ చేయబడింది పిల్లలలో నిరంతరంగా గురక, దీర్ఘకాలిక దగ్గు, పదేపదే వచ్చే న్యుమోనియా లేదా సాధారణ చికిత్సకు లొంగని శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు సంరక్షకులు వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలని అంకుర హాస్పిటల్స్‌లోని వైద్యులు సలహా ఇస్తున్నారు ముందస్తు రోగ నిర్ధారణ సకాలంలో జోక్యం చేసుకోవడం వల్ల తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు మరియు ఫలితాలను గణనీయంగా మెరుగుపరచవచ్చు.

# కశ్మీర్ అంశంపై ప్రపంచానికి పాకిస్థాన్ విజ్ఞప్తి: భారత్‌పై తీవ్ర ఆరోపణలు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13 :**
జమ్మూకశ్మీర్ సమస్యను అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్లేందుకు పాకిస్థాన్ పాలకులు మరోసారి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి జమ్మూకశ్మీర్ సమస్యపై ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాల ప్రకారం.. కశ్మీర్ సమస్యను పరిష్కరించే ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని అంతర్జాతీయ సమాజాన్ని పాక్ అధ్యక్షుడు, ప్రధాని సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా జులై 13న పాకిస్థాన్ అధికారికంగా నిర్వహించే ‘కశ్మీర్ అమరవీరుల దినోత్సవం’ జరుపుకుంటున్న తరుణంలో ఈ ఇద్దరు నాయకులు ఈ విజ్ఞప్తి చేశారు. వీరిద్దరూ భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రసంగాలు చేశారు. దక్షిణాసియాలో శాంతి భద్రతలు నెలకొనాలంటే కశ్మీర్ సమస్య పరిష్కారం ఒక్కటే మార్గమని.. ఇందు కోసం ప్రపంచ దేశాలు ఇండియాపై ఒత్తిడి తీసుకోవాలని వారు కోరారు.

**పాకిస్థాన్ తప్పుడు ప్రచారం**
ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్థానీ ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికే అన్నట్లు, పాకిస్థాన్ ప్రతి ఏడాది జులై 13న కాశ్మీర్ అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ సందర్భంగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. జమ్మూ కశ్మీర్ ప్రజల పోరాటానికి తమ ప్రభుత్వం రాజకీయంగా, దౌత్యపరంగా, అలాగే నైతికంగా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలలో పొందుపరచబడిన కాశ్మీరీల స్వీయ-నిర్ణయాధికారాన్ని సాధించడానికి వారు చేస్తున్న న్యాయమైన పోరాటంలో వారికి పూర్తి సంఘీభావంతో నిలుస్తామని ఆయన మాట్లాడారు. ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడం ద్వారానే స్థిరత్వం సాధ్యమవుతుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పుకొచ్చారు. సంబంధిత ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలకు అనుగుణంగా జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడంపైనే దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వం ఆధారపడి ఉన్నాయని ఆ ప్రకటనలో మరింతగా పేర్కొంటూ.. ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని అమలు చేసేలా భారతదేశంపై ఒత్తిడి తేవాలని అంతర్జాతీయ సమాజానికి పాకిస్థాన్ విజ్ఞప్తి చేసింది.

**భారత్‌పై పాక్ అధ్యక్షుడి తీవ్ర ఆరోపణలు**
మరోవైపు పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మాట్లాడుతూ, “ఈ రోజు 95వ కాశ్మీర్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, ఆ 22 మంది కాశ్మీరీ అమరవీరులకు నేను నివాళులర్పిస్తున్నాను” అని అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, “1931 నాటి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంలో పాకిస్తాన్ ప్రజలు తమ కాశ్మీరీ సోదరులతో చేతులు కలుపుతున్నారు” అని పేర్కొన్నారు. ఆ తర్వాత జర్దారీ భారతదేశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జమ్మూ కాశ్మీర్‌లో భారత సైన్యం ఉండటాన్ని ఖండించారు. 9 లక్షల మంది భారత సాయుధ దళాలు తమ ఆక్రమణను కొనసాగిస్తూనే కాశ్మీరీలను బందీలుగా పట్టుకున్నాయని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని రద్దు చేయాలన్న భారత ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం పట్ల జర్దారీ తన అసంతృప్తిని కూడా తన ప్రకటనలో ప్రతిబింబించారు. కాశ్మీరీ ప్రజల గుర్తింపును లాగేసి, వారిని మైనారిటీగా మార్చే ప్రయత్నంగా ఆయన దీనిని అభివర్ణించారు.



# సైబర్ వారియర్స్‌కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం...

## సైబర్ నేరాల దర్యాప్తు, బాధితులకు త్వరితగతిన సహాయం అందించడమే లక్ష్యం

**ఈ శిక్షణలో జి.అర్.ఎమ్, ఎమ్.ఆర్.ఎమ్, సమన్వయ పోర్టల్ మరియు సహయోగ్ పోర్టల్ వినియోగంపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.**

**ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సైబర్ బాధితులకు అండగా నిలవండి.**

**అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.**


**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ వారియర్స్‌కు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి అదనపు ఎస్పీ శ్రీమతి చైతన్య రెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి ఆర్ ఎమ్ ద్వారా సైబర్ ఫిర్యాదుల నమోదు, నిర్వహణ మరియు వాటి పరిష్కార ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించే విధానాన్ని వివరించారు. అలాగే ఎమ్ ఆర్ ఎమ్ ద్వారా సైబర్ మోసాలకు గురైన బాధితుల సొమ్మును సాధ్యమైనంత త్వరగా ఫ్రీజ్ చేయించడం, అనంతరం తిరిగి బాధితుల ఖాతాలకు జమ అయ్యేలా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా బాధితులకు త్వరితగతిన సహాయం అందించవచ్చని, ప్రతి సైబర్ వారియర్ ఈ పోర్టల్స్‌పై పూర్తి అవగాహన పెంపొందించుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సైబర్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ, భారత సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (×4సి) ఆధ్వర్యంలో పనిచేస్తున్న సమన్వయ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా సైబర్ నేరస్థుల వివరాలను గుర్తించడం, వివిధ రాష్ట్రాల సైబర్ వారియర్స్‌తో సమన్వయం చేసుకుని నేరాల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ బాధితులకు సకాలంలో న్యాయం అందించే విధానాన్ని వివరించారు. అదేవిధంగా సహయోగ్ పోర్టల్ ద్వారా



సోషల్ మీడియా, వెబ్‌సైట్లు మరియు ఇతర డిజిటల్ వేదికలలో ఉన్న అభ్యంతరకర, చట్టవిరుద్ధ లేదా అవాంఛిత పోస్టులు, సందేశాలు, ఫైళ్లు, లింకులను సంబంధిత సేవా సంస్థల సహకారంతో తొలగించడం లేదా బ్లాక్ చేయడం ఎలా జరుగుతుందో ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ ఎన్నికలను తక్షణమే పునరుద్ధరించాలి...

**డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్, కన్వీనర్, ఓబీసీ ఇంటలెక్చవల్ ఫోరం, తెలంగాణ రాష్ట్రం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, తెలంగాణ బ్యూరో** :ముఖ్యమంత్రులకు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు. ?ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ ఎన్నికలను పునరుద్ధరించాలని కోరారు. సోమవారం రోజు విలేకరులతో తెలంగాణ రాష్ట్ర, ఓబీసీ ఇంటలెక్చవల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్ మాట్లాడారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విలువలను, సిద్ధాంతాలను కాపాడాలని నిరంతరం ఆకాంక్షించే భారత మాజీ ఉపరాష్ట్రపతి, నేటి రాజకీయాల్లోని రాద్ధాంతం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, రాజకీయాల్లోకి యువత రావాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాజకీయ చైతన్యం మరియు నాయకత్వ లక్షణాలు విద్యా దశలోనే అలవడాలని, మన కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘ ఎన్నికలను తిరిగి నిర్వహించాలని వారు మన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరడం జరిగింది. ఓబీసీ ఇంటలెక్చవల్ ఫోరం తరపున, మాజీ ఉపరాష్ట్రపతి సూచనను మేము పూర్తిగా సమర్థిస్తున్నాము. విద్యా సంస్థలలో ప్రజాస్వామ్య ప్రక్రియలు లేకపోవడం వల్ల మన యువత నాయకత్వ శిక్షణకు దూరమవుతున్నారు. రాజ్యాంగబద్ధంగా, శాంతియుతమైన మరియు క్రమశిక్షణతో కూడిన ఎన్నికల నిర్వహణ ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యతను, మేధోపరమైన చ ం ల న ం పెంపొందించవచ్చు. ?కావున, మాజీ ఉపరాష్ట్రపతి సూచనలను పరిగణనలోకి తీసుకుని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ ఎన్నికలను తక్షణమే పునరుద్ధరించాలని మరియు ఇందుకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయవలసిందిగా కోరారు. మన రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య పునాదులను అందించడంలో మీ చొరవ ఎంతో కీలకమని అన్నారు.

# జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

## సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన సభ

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13 :**
టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు రామారావు, ఆశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్, జిల్లా జనరల్ సెక్రెటరీ రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కే శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జనరల్ సెక్రెటరీ బసవేశ్వర్, జిల్లా సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఈసీ సభ్యులు సయ్యద్ మజీద్ అలీ, మైకోటి శ్రీనివాస్ లను నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి






మాట్లాడుతూ... ప్రతి సమస్యలను పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందన్నారు. అక్రిడేషన్ ఇళ్ల స్థలాల హెల్త్ కార్డుల సంబంధించినటువంటి అన్నిటి పైన ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీకి మనందరి సమస్యలను తెలియపరుస్తానన్నారు. త్వరలో జర్నలిస్ట్ ల కు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ ఉంటుందన్నారు. జర్నలిస్ట్ లు సంఘటితంగా ఉండాలన్నారు. బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టుల రామారావు, రమేష్, అశ్వక్, రాజశేఖర్ లు సంఘ సభ్యులందరికీ సన్మానితులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ ని దూషించిన శివ చరణ్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము

**తన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ శివ చరణ్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి....**

**డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్, కన్వీనర్, ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం, తెలంగాణ రాష్ట్రం.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, తెలంగాణ బ్యూరో** :ఈశ్వరమ్మ యాదవ్ ని దూషించిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్, కన్వీనర్, ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం, తెలంగాణ రాష్ట్రం అయిన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... సమాజంలో అత్యంత గౌరవనీయులైన మహిళలను, ముఖ్యంగా ఈశ్వరమ్మ యాదవ్ ని ఉద్దేశించి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం, తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా ఖండిస్తోంది. రాజకీయాల్లో ఉండేవారు సమాజానికి ఆదర్శంగా ఉండాలి కానీ, ఇలాంటి నీచమైన భాషను ఉపయోగిస్తూ వ్యక్తిగత దూషణలకు దిగడం అత్యంత హేయమైన చర్య. ఒక మహిళను, అది కూడా యాదవ సామాజిక వర్గానికి చెందిన గౌరవనీయ వ్యక్తిని ఉద్దేశించి అగౌరవంగా మాట్లాడటం, వారి కుటుంబ గౌరవాన్ని దెబ్బతీయడం



ప్రజాస్వామ్య విలువలకే మాయని మచ్చ. శివ చరణ్ రెడ్డి ఈ ప్రవర్తన ఆయన యొక్క సంస్కారహీనతను మరియు అహంకారాన్ని తెలియజేస్తోంది. రాజకీయం భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు, కానీ వాటిని రాజకీయంగానే ఎదుర్కోవాలి తప్ప, వ్యక్తిగత విమర్శలకు, కుల దూషణలకు దిగడం ఏ మాత్రం సహించరానిది. ఈ ఘటనపై వెంటనే స్పందించి, తన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ శివ చరణ్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ సంఘాలు ఆందోళనలను తీవ్రతరం చేస్తాయని హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నట్టల మందు వేసిన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి



**హైదరాబాద్ పల్స్, జులై 13, షాద్నగర్ :**
కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడో తరగతి విద్యార్థులకు స్థానిక సర్పంచ్ చిట్టేడి నర్సింహారెడ్డి స్వయంగా నట్టల మందు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విక్రమ్ రెడ్డి ఆశ వర్కర్ నవనీత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి ఉపాధ్యాయురాలు సునీత అంగన్వాడీ టీచర్ సువర్ణ మరియు గ్రామ ప్రజలు చిర్ర సుదర్శన్, పెద్ద నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాళ్ల ‘ఈగో’ వార్.. నడిరోడ్డుపై 200 మంది విద్యార్థినుల కన్నీటి ధర్నా!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కె.జీ.బి.వి) వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విద్యాబుద్ధులు నేర్పి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఇద్దరు అధికారుల ‘ఈగో’ ఏకంగా 200 మంది పేద విద్యార్థినులను రోడ్డుపాలు చేసింది. క్యాంపస్ లో మొదలైన ఈ ‘కోల్డ్ వార్’ చిలికి చిలికి గాలివానగా మారి, చివరికి వందలాది మంది బాలికలు హాస్టల్ నుంచి బయటకు వచ్చి నడిరోడ్డుపై బైఠాయించేలా చేసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

**వివాదానికి అసలు కారణం ఇదే..**
వట్‌పల్లి కేజీబీవీకి సొంత భవనం లేకపోవడమే ఈ పూర్తి గొడవకు ప్రధాన కారణం. పర్మినెంట్ బిల్డింగ్ లేకపోవడంతో, ఆ స్కూల్ విద్యార్థినులకు కూడా ఆందోల్ కేజీబీవీ క్యాంపస్‌లోనే క్లాసులు నిర్వహిస్తున్నారు. అయితే ఒకే ప్రాంగణంలో రెండు వేర్వేరు స్కూళ్లు, ఇద్దరు ప్రిన్సిపాళ్లు ఉండటంతో మొదటి నుంచి ఇక్కడ కోల్డ్ వార్ నడుస్తోంది. ఫెసిలిటీస్ విషయంలో ఇద్దరి మధ్య సమన్వయం లేకపోవడం ఈగో క్లాషెస్‌కు దారితీసింది.

**అవమానాలు భరించలేక కన్నీళ్లు:**
గత కొద్దిరోజులుగా ఈ అధికారుల మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ పతాక స్థాయికి చేరింది. ఆందోల్ ప్రిన్సిపాల్, స్టాఫ్ తమను చిన్నచూపు చూస్తున్నారని వట్‌పల్లి విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దల మధ్య జరుగుతున్న ఈగో పోరాటంలో తాము నలిగిపోతున్నామని, కనీస సౌకర్యాలు కూడా ఇవ్వకుండా మానసికంగా వేధిస్తూ, తీవ్రంగా అవమానిస్తున్నారని వారు వాపోయారు.

**నడిరోడ్డుపై విద్యార్థినుల ఆందోళన**
తాజా పరిణామాలతో వట్‌పల్లి విద్యార్థినులను ఆందోల్ హాస్టల్ భవనం నుంచి బయటకు పంపించేశారు. ఈ చర్యతో ఆందోళనకు గురైన బాలికలు వెంటనే తమ పేరెంట్స్ కు ఫోన్ చేసి విషయం చెప్పారు. వారు అక్కడికి చేరుకునే సరికి తల్లిదండ్రుల ముందే బాలికలు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమకు జరిగిన అన్యాయంపై మండిపడుతూ దాదాపు 200 మంది విద్యార్థినులు రోడ్డుపైకి వచ్చి ధర్నాకు దిగారు. తమకు రక్షణ, న్యాయం కావాలంటూ నినాదాలు చేయడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

**మౌనంగా అధికారులు.. విద్యార్థుల భవిష్యత్తు ఏంటి?**
పేద బాలికలకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కేజీబీవీలను ఏర్పాటు చేస్తే, ఇక్కడి అధికారుల తీరు ఆ ఆశయాన్ని నీరుగారుస్తోంది. వందలాది మంది రోడ్డుపై ఆందోళన చేస్తున్నా పై అధికారులు సకాలంలో స్పందించకపోవడంపై స్థానికులు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వట్‌పల్లి విద్యార్థులకు పర్మినెంట్ సొల్యూషన్ చూపాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది.

# తెలంగాణాకు ఎల్ నినో తీవ్ర హెచ్చరిక... తాగునీటికి డేంజర్ బెల్స్!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13 :**
తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ముఖం చాటేశాయి. సాధారణం కంటే అతి తక్కువ వర్షాలు నమోదు అవుతున్నాయి. అనేక జిల్లాలలో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం వలన రాష్ట్రంలో పరిస్థితి దారుణంగా తయారైంది. ఎల్ నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటి పోవడం, భూగర్భ నీటిమట్టం తగ్గిపోవడం భవిష్యత్తులో తాగునీటి కష్టాలు వస్తాయి అన్న సంకేతాన్ని ఇస్తుంది.

**రాష్ట్రంలో జలాశయాల్లో నీటి సామర్థ్యం ఇలా**
తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం కింద గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే 123 శుద్ధి కేంద్రాలకు రాష్ట్రంలోని 29 ప్రధాన జలాశయాలు ఆధారంగా ఉన్నాయి. అయితే. ఈ 29 జలాశయాల్లో మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 1059 టిఎంసిలు కాగా, ప్రస్తుతం కేవలం 333.44టిఎంసిల నీరు మాత్రమే అందుబాటులో ఉండడంతో ఆందోళన కొనసాగుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ పరిస్థితి భవిష్యత్తులో నీటి కష్టాలకు కారణంగా కనిపిస్తోంది.

**ఉత్తర తెలంగాణలో పరిస్థితి మరింత ఆందోళనకరం**
ఉత్తర తెలంగాణలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారైంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో డెడ్ స్టోరేజ్ పైన వినియోగించుకోదగిన నీరు కేవలం మూడు టీఎంసీల నీరు మిగిలి ఉండగా, ప్రతినెల తాగునీటి అవసరాలకు సుమారు అర టీఎంసీ నీరు అవసరం అవుతోంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన జలాశయాలలోనూ నీటి సామర్థ్యం గణనీయంగా పడిపోయింది.

**ప్రమాదకరంగా జలాశయాలలో నీటిస్థాయిలు**
నాగార్జునసాగర్, నిజాంసాగర్, సింగూరు, కోయిల్ సాగర్, రామన్ పాడు, ఎల్లంపల్లి, కడెం, జూరాల, అక్కంపల్లి, వైరా, ఉదయ సముద్రం, ధర్మసాగర్, వంటి జలాశయాలలో నీటి స్థాయిలు ప్రమాదకరంగా మారాయి. హైదరాబాద్ తో పాటు కరీంనగర్, వరంగల్, ఖమ్మం, కామారెడ్డి, మహబూబ్నగర్, మెదక్, సంగారెడ్డి జిల్లాలు ఈ జలాశయాల పైన ఆధారపడి ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న నిల్వలతో సెప్టెంబర్ చివరి వరకు తాగునీరు అందించే అవకాశం ఉంది.

**9.46 మీటర్ల లోతుకు పడిపోయిన భూగర్భ జలమట్టం**
ఈలోపు వర్షాలు పడితేనే కాస్త భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చకుండా ఉంటుంది. ఏదేమైనా ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల కారణంగా జూన్ నాటికి రాష్ట్ర భూగర్భ జలమట్టం 9.46 మీటర్ల లోతుకు పడిపోయింది. దీనిని దృష్టిలో పెట్టుకుని బోర్లను మరింత లోతుగా తవ్వడం, అవసరమైన చోట కొత్త బోర్ లను ఏర్పాటు చేయడం, వర్షపు నీటిని సంరక్షించడం వంటి చర్యలను చేసే పనిలో ప్రభుత్వం ఉంది. ఏదేమైనా ప్రస్తుత వర్షాభావ పరిస్థితి ముందు ముందు తెలంగాణ రాష్ట్రం నీటి సంక్షోభం ఎదుర్కోబోతోంది అన్న సంకేతం ఇస్తోంది.

# ఆరు హత్యల కేసులో పెను సంచలనం.. నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య.!

**తెలంగాణలో సంచలనం సృష్టించిన షాబాద్ ఆరు హత్యల కేసు ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కథ విషాదాంతమైంది**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, తెలంగాణ బ్యూరో:**
రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో ఒకే రాత్రి ఆరుగురిని కిరాతకంగా నరికి చంపి, రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కథ విషాదాంతమైంది. గత రెండు రోజులుగా పోలీసుల కళ్లుగప్పి పరారీలో ఉన్న రాజ్‌కుమార్ చివరకు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల పరిధిలోని పంజర్ల గ్రామ శివారులో అతడి మృతదేహం లభ్యమవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

ఘటనా స్థలంలో పాయిజన్ బాటిల్..
పోలీసుల కథనం ప్రకారం.. పంజర్ల గ్రామ శివారు ప్రాంతంలో ఒక వ్యక్తి మృతదేహం పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని షాబాద్ నరమేధం కేసులో మోస్ట్ వాంటెడ్ నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్‌గా గుర్తించారు. మృతదేహం పక్కనే పాయిజన్ బాటిల్ లభ్యం కావడంతో, పోలీసుల వేట తీవ్రమవ్వడం, ఎటూ తప్పుకుపోయే అవకాశం లేకపోవడంతో అతడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

మేనమామ ఊరిలో బలవన్మరణం
అయితే, హత్యలు జరిగిన తర్వాత నిందితుడిని పట్టుకునేందుకు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు సుమారు 12 ప్రత్యేక బృందాలతో విస్తృతంగా గాలింపు చేపట్టారు. అంతేకాకుండా అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించారు. పోలీసుల గాలింపు తీవ్రమవడంతో ఎక్కడా ఆశ్రయం దొరకక, చివరకు కొత్తూరు మండలంలోని తన మేనమామ ఊరైన పంజర్లకు రాజ్‌కుమార్ చేరుకున్నాడు. అక్కడే గ్రామ శివారులోకి వెళ్లి విషం తాగి ప్రాణాలు తీసుకున్నాడు. తనపై పోక్సో




కేసు పెట్టారనే కక్షతో కన్నబిడ్డలు, భార్యతో సహా ఆరుగురిని పొట్టనబెట్టుకున్న కిరాతకుడు.. చివరకు ఇలా పాయిజన్ తాగి శవమై తేలడంతో కేసు దాదాపు ముగిసినట్లయింది. ఈ మేరకు పోలీసులు రాజ్‌కుమార్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# భువనగిరిలో బస్ డిపో ఏర్పాటు చేసి అదనపు బస్సులు నడపాలి...

**మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి అందజేసిన టీపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** టీపిసిసి డెలిగేట్ సభ్యులు, మాజీ ప్లానింగ్ బోర్డ్ సభ్యులు తంగళ్ళపల్లి రవి కుమార్ సోమవారం రోజు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని హైదరాబాద్ లో కలిసి భువనగిరి బస్ స్టాండ్ సమస్యలపై భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవి కుమార్ సంతకంతో కూడిన వినతి పత్రం అందజేశారు. యాదాద్రి – భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరిలో టి.జి.ఎస్.ఆర్.టి.సి. బస్ డిపో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్, వరంగల్, సూర్యాపేట, నల్గొండకు డైరెక్ట్ బస్సులు లేవు. రాత్రి వేళల్లో వరంగల్ వెళ్లే బస్సులు భువనగిరిలో హాల్ట్ చేయడం లేదు. దీంతో భువనగిరి పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వినతి పత్రం లోని అంశాలు**
యాదగిరిగుట్ట, స్వర్ణగిరి ఆలయాలకు వచ్చే వేలాది భక్తులకు, యాదగిరిగుట్ట కు దర్శనానికి వచ్చే యాత్రికులకు ప్రత్యక్ష రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. బస్ స్టాండ్ లో వెయిటింగ్ హాల్, టాయిలెట్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లేవు. భువనగిరి బస్ స్టాండ్ ను వెంటనే టి జి.ఎస్.ఆర్.టి.సి. బస్ డిపోగా అప్‌గ్రేడ్ చేయాలి. హైదరాబాద్, వరంగల్ రూట్లలో అదనపు బస్సులు నడపాలి. రాత్రి వేళ వరంగల్ బస్సులు భువనగిరిలో హాల్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, కి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి.
బస్ స్టాండ్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని మంత్రికి వినతి పత్రం అందజేసి కోరామని తెలిపారు. భువనగిరి ప్రజల చిరకాల కోరికను



నెరవేర్చాలని మంత్రిని కోరామన్నారు. మా విన్నపానికి సానుకూలంగా స్పందించిన మంత్రికి ధన్యవాదాలు తెలుపుతూన్నమాని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కూర శివ కుమార్, భరత్ రాజు కాశి తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకాక్ పబ్ అగ్నిగుండం- 27 మంది సజీవదహనం: బాత్‌రూమ్‌లలో మృతదేహాలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13 :**
థాయ్‌లాండ్ లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. బ్యాంకాక్‌లో ఓ పబ్‌లో సంభవించిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో 27 మంది ప్రాణాలు సజీవదహనం అయ్యారు. మరో 63 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృత్యువుతో పోరాడుతున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో పబ్ లోపల పెద్ద సంఖ్యలో స్థానికులతో పాటు పర్యాటకులు కూడా ఉన్నారు. బ్యాంకాక్ సమీపంలోని చటుచక్ జిల్లా ఫోమ్ ఫోన్ లో అత్యంత రద్దీగా ఉండే రాంగ్ బీర్ నా లాట్ ఫ్రావో పబ్‌లో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో స్థానికులతో పాటు పర్యాటకులు పబ్ కు చేరుకున్నారు. అర్ధరాత్రి 11:57 నిమిషాల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. అక్కడున్న అల్కహాల్, ఇతర వస్తువులన్నీ కూడా మంటలు త్వరగా వ్యాప్తి చెందడానికి సహకరించేవే కావడంతో చూస్తూండగానే అగ్నికీలలు వ్యాపించాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనం మొత్తాన్ని చుట్టుముట్టాయి. లోపల ఉన్నవారికి తప్పించుకునే



అవకాశమే లేకుండా పోయింది. ప్రధాన ద్వారం వద్ద పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడటంతో కస్టమర్లు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి లోపలి వైపే పరుగులు తీయాల్సొచ్చింది. అగ్నికీలలు చుట్టుముట్టడంతో తమ ప్రాణాలు కాపాడుకోవడానికి లోపల ఉన్న చాలా మంది పబ్‌లోని బాత్‌రూమ్‌లలోకి వెళ్లి తలదాచుకున్నారు. అదే వారి ప్రాణాలను తీసింది. దట్టమైన పొగ, విషవాయువులు కమ్ముకోవడంతో ఊపిరాడక వారంతా బాత్‌రూమ్‌లలోనే శ్వాస విడిచారు. రెస్క్యూ సిబ్బంది లోపలకు వెళ్లినప్పుడు అత్యధిక మృతదేహాలు అక్కడే లభ్యం కావడం దీనికి నిదర్శనం. మృతదేహాలను చూసి సహాయక సిబ్బంది షాక్ కు గురయ్యారు. దాదాపు రెండుగంటల పాటు ప్రాణాలకు తెగించి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం అనంతరం పబ్ లోపలి దృశ్యాలు అత్యంత దయనీయంగా కనిపించాయి. లోపల ఉన్న ఖరీదైన ఫర్నిచర్ పూర్తిగా కాలి బూడిదైపోయింది. వాటి మధ్య నుంచి పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది. గాయపడ్డ వారిని వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు. అంబులెన్సులు, పోలీసులు, అగ్నిమాపక వాహనాల సైరన్ మోతలతో సంఘటన స్థలం భీతావహంగా మారింది. థాయ్ లాండ్ ప్రధానమంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్, బ్యాంకాక్ గవర్నర్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. ఇప్పటివరకు 27 మంది మరణించారని ఆయన అధికారికంగా ధృవీకరించారు. క్షతగాత్రులను తక్షణమే సమీప ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వారిలో 22 మంది పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులను ఆదేశించారు. ఈ ఘోర ప్రమాదంతో థాయ్ లాండ్‌లోని ఎంటర్‌టైన్‌మెంట్ క్లబ్‌లు, పబ్‌లలో అగ్నిప్రమాద నియంత్రణ ఏర్పాట్లపై మళ్లీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ ఇటువంటి సంఘటనలు దేశాన్ని కుదిపేశాయి. 2022లో థాయ్ లాండ్ తూర్పు ప్రాంతంలోని ఓ మ్యూజిక్ పబ్‌లో జరిగిన ప్రమాదంలో 14 మంది మరణించారు. అంతకుముందు 2009లో బ్యాంకాక్‌లోని శాంతికా నైట్‌క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బాణసంచా కాల్చడం వల్ల సంభవించిన అగ్నిప్రమాదంలో 66 మంది ప్రాణాలు కోల్పోయారు.

# *హోర్ముజ్ పై ట్రంప్ కీలక ప్రకటన..! ఇక ప్రపంచ దేశాలకు చుక్కలే..!*

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13 :**
అమెరికా–ఇరాన్ మధ్య వార్ ముదురుతోంది. ఇప్పటికే కుదుర్చుకున్న శాంతి ఒప్పందాన్ని సైతం పక్కనబెట్టేసి దాడులు, ప్రతిదాడులకు దిగుతున్న ఇరుదేశాలూ గల్ఫ్ ను వేడెక్కించేస్తున్నాయి. ఈ తరుణంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇవాళ మరో సంచలన వార్నింగ్ ఇచ్చారు. హోర్ముజ్ జలసంధిపై అమెరికా నియంత్రణ సాధిస్తుందని, ఈ కీలకమైన జలమార్గాన్ని కాపాడినందుకు ప్రతిగా ఇతర దేశాలు తమకు కప్పం కట్టాలంటూ ట్రంప్ తేల్చిచెప్పేశారు. తాజాగా ఫాక్స్ న్యూస్‌తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్.. అమెరికా ఈ జలసంధికి సంరక్షకుడిగా మారుతుందని తెలిపారు. ఈ కీలకమైన జలమార్గంలో సముద్ర రవాణాను పరిరక్షించినందుకు పరిహారానికి అర్హమైనదని ట్రంప్ చెప్పుకొచ్చారు. తాము ఈ జలసంధిని ఆధీనంలోనే ఉంచుకుంటామని, బహుశా దానిని తామే నడుపుతామని, ఈ జలసంధికి సంరక్షకుడిగా మారతామని ట్రంప్ తెలిపారు. దీన్ని జలసంధి సంరక్షక దేవదూతగా పిలుస్తామని అందుకు తమకు పరిహారం చెల్లించాలని ట్రంప్ తెలిపారు. గల్ఫ్‌లో తిరిగి సైనిక ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిపై నియంత్రణ ఎవరిదనే విషయంపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ తరుణంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. హోర్ముజ్ పై తమకే అధికారం ఉందని ఇరాన్ పట్టుబడుతుండగా.. అంతర్జాతీయ నౌకాయాన హక్కుల కింద వాణిజ్య నౌకాయానానికి అనుమతి ఉందని అమెరికా వాదిస్తోంది. పర్షియన్ గల్ఫ్‌ను, ఒమన్ గల్ఫ్‌ను, అరేబియా సముద్రాన్ని కలిపే హోర్ముజ్ పై పట్టు విషయంలో ఇరు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం ఇప్పుడు అంతర్జాతీయ చమురు




సరఫరాలకు ఇబ్బందులు కలిగించబోతోంది. హోర్ముజ్ లో నౌకాయానానికి ఏ మాత్రం అంతరాయం కలిగినా, ప్రపంచ ఇంధన ధరలు మరింత పెరగవచ్చని అంచనా.

# పౌరసత్వ నిర్ధారణ న్యాయబద్ధంగా ఉండాలి.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, సెంట్రల్ డెస్క్ :** పౌరసత్వ నిర్ధారణ అనేది రాజ్యాంగపరంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పౌరసత్వానికి సంబంధించిన అంశాలను న్యాయమైన, చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారానే పరిష్కరించాలని పేర్కొంది. అస్సాంలో 27 మంది వ్యక్తుల పౌరసత్వ స్థితిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది.పాత ఓటర్ల జాబితాలో జరిగిన టైపింగ్ తప్పిదాలు, స్పెల్లింగ్ మిస్టేక్స్‌ను సాకుగా చూపి అస్సాంకు చెందిన 27 మందిని అధికారులు విదేశీయులుగా ప్రకటించారు. దీనిని గువాహటి హైకోర్టు, ఫారినర్స్ ట్రైబ్యునళ్లు సైతం సమర్థించాయి. ఈ తీర్పులపై బాధితులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం బాధితులకు ఊరట కల్పిస్తూ కీలక ఆదేశాలు ఇచ్చింది.పౌరసత్వం, విదేశీహోదా అనేవి అత్యున్నత రాజ్యాంగ, చట్టపరమైన ప్రాముఖ్యత కలిగిన అంశాలని ధర్మాసనం పేర్కొంది. ఒక వ్యక్తి పౌరసత్వాన్ని ప్రభావితం చేసే ఏ నిర్ణయమైనా కచ్చితంగా న్యాయమైన, చట్టబద్ధమైన, హేతుబద్ధమైన ప్రక్రియ ద్వారానే జరగాలని నొక్కి చెప్పింది. ఎవరైనా వ్యక్తులు చట్టవిరుద్ధంగా, తప్పుడు మార్గాల్లో భారత పౌరసత్వాన్ని పొందకుండా నిరోధించే పూర్తి అధికారం భారత ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి గతంలో గువాహటి హైకోర్టు, ఫారినర్స్ ట్రిబ్యునళ్లు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. ట్రిబ్యునళ్లలో ఈ కేసును కొత్తగా విచారించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అప్పటి వరకూ ఆ 27 మంది వ్యక్తులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం స్పష్టం చేసి

# చిలికి చిలికి గాలీవాన: సుప్రీంకోర్టు ఎంటర్- సిట్ రిపోర్ట్ సీల్డ్ కవర్ లో..: నెక్ట్స్ హియరింగ్ పై

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 13, సెంట్రల్ డెస్క్ :**
అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిరానికి భక్తులు సమర్పించిన విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఈ సున్నితమైన వ్యవహారంలో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుతో పాటు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి అత్యవసర నోటీసులను పంపించింది.అయోధ్య రామాలయానికి దేశవిదేశాల నుంచి అందే విరాళాలను ట్రస్ట్ లోని కొందరు సభ్యులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఓ పద్ధతి ప్రకారం కొన్ని నెలలుగా ఈ దోపిడీ సాగింది. దీనిపై నిజనిజాలను నిగ్గు తేల్చాలంటూ పలువురు పిటీషన్లు దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సిట్ దర్యాప్తు దీనికి సరిపోదని, సీబీఐతో నిష్పక్షపాత విచారణ జరిపించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.వాటన్నింటినీ సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. నేడు విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం సమక్షానికి వచ్చాయి ఆయా పిటీషన్లన్నీ. వాటిని బెంచ్ నిశితంగా పరిశీలించింది. అనంతరం ఈ




నోటీసులు జారీ చేసింది. విరాళాల లూటీపై ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటివరకు సాధించిన పురోగతిపై సమగ్ర స్టేటస్ రిపోర్టును సమర్పించాలని ఆదేశించింది.దీనితో పాటు అసలు ఈ సిట్‌ను ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో తెలిపే రికార్డులను కూడా తమ ముందు ఉంచాలని బెంచ్ స్పష్టం చేసింది. సీల్డ్ కవర్ లో అన్ని వివరాలనూ తమకు సమర్పించాలని తేల్చి చెప్పారు సీజేఐ సూర్యకాంత్. ఈ కేసు విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, యూపీ ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు కీలక విషయాలు వెల్లడించారు. సిట్ దర్యాప్తు తాజా స్థితిగతుల వివరాలతో కూడిన నివేదికను సిద్ధంగా ఉంచామని, దానిని సీల్డ్ కవర్‌లో ధర్మాసనానికి అందజేస్తామని స్పష్టం చేశారు. దీంతో బెంచ్.. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది.ఆలయ విరాళాల నిధులకు సంబంధించి ప్రతి లావాదేవీని నిశితంగా పరిశీలించేందుకు కోర్టు పర్యవేక్షణలో అత్యున్నత స్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని కూడా పిటిషనర్లు కోరారు. కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలు, మనోభావాలతో ముడిపడి ఉన్న అయోధ్య ఆలయ నిధుల వ్యవహారమని గుర్తు చేశారు. ఈ సున్నిత కేసులో దోషులు ఎంతటి వారైనా సరే చట్టం ముందు నిలబెట్టి కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు

# SPORTS

# జూన్ ‘ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డుకు నామినేషన్లలో శుభ్‌మన్ గిల్



జూన్ నెలకు గానూ ఐసీసీ పురుషుల ‘ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డుకు భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నామినేట్ అయ్యాడు. జూన్ నెలలో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చిన గిల్‌తో పాటు బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మొసద్దెక్ హుస్సేన్, న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ నాథన్ స్మిత్ కూడా ఈ అవార్డు కోసం పోటీలో ఉన్నట్లు ఐసీసీ సోమవారం ప్రకటించింది.ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన హోం సిరీస్‌లో గిల్ టెస్టు, వన్డే ఫార్మాట్లలో అద్భుతంగా రాణించాడు. న్యూ చండీగఢ్‌లో జరిగిన ఏకైక టెస్టులో 126 పరుగులు చేసి భారత ఇన్నింగ్స్ విజయానికి కీలకంగా నిలిచాడు. అనంతరం వన్డే సిరీస్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనే 238 పరుగులు సాధించాడు. తొలి వన్డేలో 66 బంతుల్లో 84 పరుగులు చేసిన గిల్, లక్నో వన్డేలో కాళ్ల నొప్పితో ఇబ్బంది పడుతూనే 110 బంతుల్లో 154 పరుగులు చేసి భారత్‌కు విజయం అందించాడు. ఆ మ్యాచ్‌తో పాటు సిరీస్‌లోనూ అత్యుత్తమ ఆటగాడిగా నిలిచి, భారత్ 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.నాలుగేళ్ల విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మొసద్దెక్ హుస్సేన్ ఆస్ట్రేలియాపై తన జట్టుకు చారిత్రక 2-1 వన్డే సిరీస్ విజయం అందించడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు, న్యూజిలాండ్ పేసర్ నాథన్ స్మిత్ ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 16 వికెట్లు పడగొట్టి 2-1తో సిరీస్ గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనలతో ఇద్దరూ జూన్ నెల ఐసీసీ ‘ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డు రేసులో చోటు దక్కించుకున్నారు.

# కృతజ్ఞతతో చెన్నైని వీడుతున్నా..

ఐపీఎల్ కోచింగ్ దిగ్గజంగా పేరొందిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రస్థానం ముగిసింది. 18 ఏళ్లు చెన్నై సూపర్ కింగ్స్ కోచ్‌గా సేవలందించిన ఫ్లెమింగ్.. 20వ సీజన్‌కు ముందు ఫ్రాంచైజీకి బైబై చెప్పేశాడు. సుదీర్ఘ సమయం ఎల్లో ఆర్మీకి శిక్షణనిచ్చిన ఈ న్యూజిలాండ్ వెటరన్.. వీడ్కోలు ప్రకటనలో భావోద్వేగానికి లోనయ్యాడు. చెన్నై జట్టుతో తన అనుబంధాన్ని, బృందంగా తాము సాధించిన విజయాలను ఈ సందర్భంగా అతడు గుర్తు చేసుకున్నాడు.ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్.. ఈ రికార్డు చాలదా.. కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ విజయవంతం అయ్యాడని చెప్పడానికి. ఎంఎస్ ధోనీ కెప్టెన్సీకి.. తన కోచింగ్ నైపుణ్యాలతో చెన్నైని దిగ్గజ జట్టుగా తీర్చిదిద్దిన ఫ్లెమింగ్.. గత రెండు సీజన్లలో తేలిపోయాడు. మహీభాయ్ జట్టులో లేకపోవడం, కుర్రాళ్లను సమన్వయం చేయడంలో ఇబ్బందులు.. ఫలితంగా సీఎస్కే ఆట లయ తప్పింది. ఇంకేముంది.. ఇక చాలు నీ సేవలు అంటూ ఫ్రాంచైజీ అతడి మొహం మీదే చెప్పేసింది. అతడు కూడా.. ధోనీ లేని టీమ్‌ను నడిపించడం కష్టం అనుకున్నాడేమో సరేలే అని చెప్పేశాడు. అంతే.. ఐపీఎల్ చరిత్రలో గొప్ప అధ్యాయం ముగిసింది.ఏదైనా ఆటలో 18 ఏళ్లు.. ఓ జీవితకాలం జ్ఞాపకాలు మిగిలిస్తుంది. ఎంతో కృతజ్ఞతతో చెన్నైని వీడుతున్నా. చెన్నై సూపర్ కింగ్స్‌తో కొనసాగడం నా కోచింగ్ కెరీర్లోనే అతిగొప్ప గౌరవం. మేము







బృందంగా చాలా సాధించాం. ఎన్నో కష్ట సమయాలను అధిగమించాం. ఎల్లప్పుడూ నాతో ఉండిపోయే జ్ఞాపకాలను పోగేసుకున్నా. సీఎస్కే ఫ్రాంచైజీ నా హృదయానికి ఎంతో దగ్గరైనది. ఇకపై కూడా చెన్నై జట్టుకు మద్దతు ప్రకటిస్తాను అని ఫ్లెమింగ్ పేర్కొన్నాడు.

**తదుపరి కోచ్ ఎవరు?**

ఫ్లెమింగ్ వైదొలగడంతో తదుపరి కోచ్ ఎవరనేది? ఆసక్తి రేపుతోంది. 19వ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడని ఎంఎస్ ధోనీకి తొలి ప్రాధాన్యం ఇచ్చే అవకాశముంది. అతడు కాందటే.. కోచ్ వేటను చెన్నై మొదలెటట్నుంది. అయితే.. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా ఉన్న హేమాంగ్ బదానీతో సంప్రదింపులు జరుగుతున్నట్లు సీఎస్కే ప్రతినిధులు తెలిపారు.ఐపీఎల్ ఆరంభ సీజన్ 2008లో ఆటగాడిగా ఫ్లెమింగ్ జట్టులో చేరాడు. ఆ తర్వాత 2009 నుంచి కోచింగ్ బృందంలో చేశాడు. 2016, 2017లో చెన్నై జట్టుపై నిషేధం కారణంగా.. అతడు పూణె జట్టుకు కోచ్‌గా సేవలందించాడు. 2017లో పూణె జట్టు ఫైనల్లోకి ప్రవేశించింది. ఫ్లెమింగ్ హయాంలో చెన్నై జట్టు 11 సార్లు ఫైనల్స్ ఆడింది. 10 సార్లు ఐపీఎల్‌లో, ఓ సారి చాంపియన్స్ లీగ్‌లో ఫైనల్స్‌కు వెళ్లింది. మొత్తంగా ఆరు సార్లు జట్టు టైటిల్ గెలిచింది.

# గంభీర్, అయ్యర్‌లు కాదు... అసలు సమస్య అదే: మంజ్రేకర్

ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడడం తెలిసిందే. ఆతిథ్యజట్టుతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 0-4 తేడాతో కోల్పోయి వైట్‌వాష్‌కు గురైంది. అంతకుముందు ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ టీమిండియా 0-2తో ఓటమి పాలైంది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలో జట్టులో సమూల మార్పులు చేయాలన్న డిమాండ్లు బలంగా వినిపిస్తుండగా, భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ భిన్నమైన వాదనను తెరపైకి తెచ్చాడు. వైఫల్యాలకు కెప్టెన్ లేదా కోచ్‌లను నిందించడం కంటే, భారత క్రికెట్ వ్యవస్థలోనే లోపం ఉందని అభిప్రాయపడ్డాడు.ఈ పరాజయానికి కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను బాధ్యులను చేస్తూ వారిని బాధ్యతల నుంచి తొలగించడం సులభమైన మార్గమని, కానీ అది సరైన చర్య కాదని మంజ్రేకర్ పేర్కొన్నాడు. “ఐపీఎల్‌లో బ్యాటింగ్‌కు విపరీతంగా సహకరించే పిచ్‌లే భారత బ్యాటర్ల వైఫల్యానికి అసలు కారణం. ఐపీఎల్ ప్రదర్శనలు ఆటగాళ్ల సామర్థ్యంపై హెవీ మేకప్ వేసినట్లుగా ఉంటాయి. ఆ గణాంకాలను చూసి సెలక్టర్లు భ్రమపడుతున్నారు” అని విశ్లేషించాడు. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం ఐపీఎల్‌లో బ్యాటర్లకు అనుకూలమైన నిబంధనలు ప్రవేశపెట్టిన వారిని బాధ్యులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో భారత జట్టు ప్రదర్శన అత్యంత నిరాశాజనకంగా సాగింది. ఒక మ్యాచ్‌లో టీమిండియా కేవలం 76 పరుగులకే ఆలౌట్ కాగా, మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 257 పరుగుల భారీ స్కోరు సాధించింది. పూర్తిస్థాయి కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇది తొలి సిరీస్ కాగా, అతడి సారథ్యంలో ఆడిన ఆరు మ్యాచ్‌లలోనూ జట్టు విజయం సాధించలేకపోయింది. 2024 టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్‌కు ఈ ఫలితాలు పెద్ద ఎదురుదెబ్బగా మారాయి. ఈ సిరీస్ విజయంతో ఇంగ్లండ్ జట్టు టీమిండియాను వెనక్కి నెట్టి ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుక



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.